epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 162 | గురువారం | 21.11.2024



# కళ్యాణం.. కమనీయం..

- ఘనంగా జీడికంటి రాముడి కళ్యాణం
- పట్టువస్త్రాలు సమర్పించిన ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

2 లో



## బొమ్మెరను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

- మంత్రి జూపల్లి కృష్ణారావు

పాలకుర్తి నియోజకవర్గంలోని బొమ్మెర పోతన నివాస ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం బొమ్మెర ప్రాంతాన్ని ఆయన సందర్శించారు.

3 లో



## సర్వే వివరాలు సక్రమంగా నమోదు చేయాలి

2 లో

General News



# కళ్యాణం.. కమనీయం

- ఘనంగా జీడికంటి రాములోరి కళ్యాణం
- పట్టువస్త్రాలు సమర్పించిన ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**లింగాలఘణపురం , మన చౌరాస్తా :** జిల్లాలోని లింగాలఘణపురం మండలం, జీడికల్ గ్రామంలో వీరాచల శ్రీ రామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.... తన మొట్టమొదటి ఎంపీ ఫండ్స్ నుంచి ఈ ఆలయానికి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు మంజూరు ఇచ్చానని, అందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆ శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వే వివరాలను సక్రమంగా నమోదు చేయండి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ, మన చౌరాస్తా :** సమగ్ర కుటుంబ సర్వే ఫారంలో ఉన్న ప్రతీ ప్రశ్నకి సంబందించిన వివరాలన్నీ అతి ముఖ్యమైనవని.. అవన్నీ జాగ్రత్త గా డేటా ఎంట్రీ కావాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం వీసీ హల్ లో డేటా ఎంట్రీ గురించి మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ సర్వేలో సేకరించిన వివరాలను సాఫ్ట్ వేర్ లో నమోదు చేసేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. శుక్రవారం నుంచి డేటా ఎంట్రీ ప్రారంభం కావాలని, అందుకు తగ్గట్టుగా మాస్టర్ ట్రైనర్లు మండల స్థాయిలో డేటా ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రతీ మండలంలో ఉన్న ఆపరేటర్ల డౌట్లను నివృత్తి చేయలన్నారు. అవసరమైతే రెండు మూడు సార్లు అయినా డెమో చూపించాలన్నారు. సర్వేలో వచ్చిన వివరాలను సాఫ్ట్ వేర్ లో నమోదు చేసే ప్రక్రియలో ఎక్కడ తప్పు లు లేకుండా నమోదు చేయాలన్నారు. ఏమైనా అనుమానాలు ఉంటే ఎన్యూమరేటర్లను అడగాలన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

# గాయపడిన జర్నలిస్టుకు పరామర్శ

**చేర్యాల, మనచౌరాస్తా :** వాకింగ్ చేస్తుండగా వాహనం ఢీ కొని ప్రమాదంలో గాయాల పాలైన జర్నలిస్టు కీసర మల్లేశంను తన స్వగ్రామమైన చేర్యాల మండలం పరిధిలోని ముస్త్యాల గ్రామంలోని తన నివాసంలో బుధవారం తోటి జర్నలిస్టులు పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మంతెన చంద్రారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ తుంగ పవన్, అనుముల నర్సిరెడ్డి, జర్నలిస్టులు నవీన్, బిజ్జ రాము, రాజు కొంక మహేష్, కర్రోళ్ల నవజీవన్, పచ్చిమడ్ల సాయి, నాగరాజు తదితరులు ఉన్నారు.





# స్మశానవాటికను ఏర్పాటు చేయాలి

- సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలో ఐదో వార్డు బాణాపురం, విద్యానగర్ కాలనీ నగర్, ఇందిరమ్మ కాలనీ, ఏసిరెడ్డి నగర్ డబల్ బెడ్ రూం, గోకుల్ నగర్ ప్రాంత ప్రజలకు స్మశాన వాటికను రంగప్ప చెరువు కింద స్మశాన వాటికను పునరుద్దించాలి సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మెకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కార్యాలయ ఏవో ఎం.మల్సూర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి పార్టీ జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా కనక రెడ్డి పాల్గొని మాట్లాడారు. బాణాపురం, విద్యానగర్ కాలనీ, టీచర్స్ కాలనీ, లాయర్ కాలనీ, గోకుల్ నగర్, ఇందిరమ్మ మెదటి, విడత రెండవ విడత ఏసీరెడ్డి నగర్ డబల్, మూడవ విడత కింద ప్రభుత్వం ఇండ్లు లేని వారందరికీ సుమారు 3 వేల కుటుంబాలకు ఇండ్ల జాగా ఇచ్చిందన్నారు. కానీ అక్కడ స్మశాన వాటిక కోసం స్థలం కేటాయించలేదన్నారు. కానీ అప్పుడు కొంతమంది ప్రభుత్వ స్థలం అని రంగప్ప చెరువు క్రింద మత్తడి దగ్గర దాన సంస్కారం కోసం రెండు బెడ్లను కట్టించారు. అక్కడనే కొన్ని సంవత్సరాలుగా దాన సంస్కారాలు జరుపుకుంటున్నారు. ఇప్పుడు కొంతమంది రైతులు ఇక్కడ స్థలం లేదు అంటున్నారని ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి స్మశాన వాటికకు దారి చూపించి ఐదవ వార్డు రంగప్ప చెరువు మెత్తడి కింద ప్రత్యేకమైనటువంటి కోటాలో స్మశాన వాటికను నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సుంచు విజేందర్, బోడ నరేందర్, పట్టణ కమిటీ సభ్యులు పందిళ్ల కళ్యాణి, పల్లె లలిత, కళ్యాణం లింగం, బొట్ల శ్రావణ్, పాము శ్రీకాంత్, శాఖ కార్యదర్శి బూడిది అంజమ్మ, చీర రజిత, ఎర్ర, అనిత, భూనాద్రి, వెంకటేష్, ధరావత్ మహేందర్, గాడి శివ, బూడిద శ్రీకాంత్, డివైఎఫ్ఐ నాయకులు పోతుకునూరి కనకాచారి, ఎస్ఎఫ్ఐ నాయకులు యాకయ్య, ఆర్య, నీల, వసంత, పద్మ, మమత, లక్ష్మి, ఉపేంద్ర కుమారి, సంధ్య, రామ సుధాకర్, జనగాని హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.




# తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** సంయుక్త కిసాన్ మోర్చా జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ అఖిలభారత కమిటీల పిలుపులో భాగంగా బుధవారం బచ్చన్నపేట మండలం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో వివిధ డిమాండ్ల తో కూడిన వినతి పత్రం తహసీల్దార్ ఎల్ సి ప్రసాద్ కు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అన్నబోయిన రాజు, తాడెం రాములు మాట్లాడుతూ సంయుక్త కిసాన్ మోర్చా జాయింట్ ప్లాట్ ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ అఖిల భారత కమిటీలో పిలుపులో భాగంగా అన్ని పంటల ఉత్పత్తులకు మద్దతు ధరలను ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో గుండా రవి, ముచ్చనపల్లి కుమార్ రావు, రూపుల నాగరాజు, జేరిపోతుల ఇంద్ర, సునీత, ఎల్లమ్మ, లక్ష్మి, శోభ, ప్రేమలత, చంద్రమ్మ, గౌరమ్మ, బాలయ్య, వినోద హరిస్వర్ణ, ఉపేంద్ర పాల్గొన్నారు.

Local News



# బొమ్మెరను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

- **మంత్రి జూపల్లి కృష్ణారావు**

**పాలకుర్తి , మన చౌరాస్తా :** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండలం లోని బమ్మెర గ్రామాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ , పర్యాటకశాఖ చైర్మన్ రమేష్ రెడ్డి , పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి లతో కలిసి మంత్రి భక్త పోతన నివాస స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ముందుగా మంత్రికి పూల బోకేతో స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అనంతరం మంత్రి పోతన మాత్యుల నివాస ప్రాంతంలో చేపట్టిన ఆ పోతన సమాధి, వినియోగించిన బావి, ఆడిటోరియం, ఫుడ్ కోర్టు వంటి పలు అభివృద్ధి పనులను సందర్శించి పరిశీలించారు. ఫుడ్ కోర్ట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... పోతన నివాస ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరుస్తామన్నారు. 2017- 18 సంవత్సరంలో పాలకుర్తి నియోజకవర్గం లోని పాలకుర్తి మండలం పాలకుర్తిలో కాకతీయ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకుర్కి సోమనాథుని దేవాలయం, వల్మిడి సీతారామచంద్రస్వామి దేవాలయం తో పాటు బొమ్మెర గ్రామంలో పోతన నివాస ప్రాంతాన్ని టూరిజం ప్రాంతంగా చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. వీటితోపాటు పుట్టుపూర్వోత్తరాలు తెలిపే విధంగా పోతన నివాస ప్రాంతంలో అక్షరాభ్యాసం హాలు, సరస్వతి దేవి విగ్రహం, పోతన మాత్యుని విగ్రహాలను ఏర్పాటు చేస్తామన్నారు. పోతన బావి పక్కనే చెక్ డ్యాం నిర్మాణం కూడా చేపడతామన్నారు. ఈ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని, విద్యుద్దీకరణ చేపడతామని తెలిపారు. పర్యాటకులకు సౌకర్యాలను అందుబాటులో తెచ్చేందుకు హరిత హోటల్ నిర్మాణం కొరకు కృషి చేస్తామన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ ట్రస్ట్ కు చెందిన పాపారావు, పాండురంగారావు, విద్యుత్ శాఖ ఎస్. ఈ వేణుమాధవ్ , పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, తాసిల్దార్ శ్రీనివాసరావు, రోడ్లు భవనాల శాఖ డీఈ రాజేందర్ , జిల్లా పంచాయతీ అధికారి స్వరూప , జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# బాలల హక్కులపై అవగాహన ఉండాలి

- **జిల్లా జడ్జ్, డీఎల్ఎస్ఏ సెక్రటరీ విక్రమ్**




**జనగామ, మన చౌరాస్తా :** నవంబర్ 20 న అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా జనగామ పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్, జూనియర్ కాలేజ్ (బాలురు)లో డీఎల్ఎస్ఏ, డీసీపీయు, చైల్డ్ లైన్, స్కోప్ ఎన్జీవో సంయుక్తంగా బాలల హక్కులు, చట్టాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జ్, డీఎల్ఎస్ఏ సెక్రటరీ విక్రమ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు బాలల హక్కులు, బాధ్యతలు, బాల్యంలో విద్యపై ఆసక్తి కలిగి ఉంటేనే జీవితం లక్ష్యాలను చేరుకుంటారని పేర్కొన్నారు. అలాగే యువత చెడు వ్యసనాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. సమావేశానికి హాజరైన జనగామ సిడబ్ల్యూసీ చైర్ పర్సన్ ఉప్పలయ్య మాట్లాడుతూ పిల్లలకు అంతర్జాతీయ బాలల హక్కుల ఒప్పందం ప్రకారం పిల్లలకు హక్కులను కల్పించడం జరిగిందన్నారు. డీసీపీవో రవికాంత్ మాట్లాడుతూ బాలల హక్కులు గురించి వివరించడంతో పాటు విద్యార్థులు లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని చెప్పారు. చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ రవికుమార్ మాట్లాడుతూ పిల్లలకు చైల్డ్ హెల్ప్ లైన్ సేవలను గురించి వివరిస్తూ ఎవరైనా ఆపదలో బాలల ఉంటే 1098 నంబర్‌కు ఫోన్ చేసి బాలలను కాపాడడం లో ప్రతి ఒక్క విద్యార్థి ముందు ఉండాలని కోరారు. కార్యక్రమంలో బాలల పరిరక్షణ అధికారి ఎల్.రవికాంత్, చైల్డ్ కోఆర్డినేటర్ రవికుమార్, స్కోప్‌ఎన్‌జీఓ ప్రాజెక్టు కోఆర్డినేటర్ మనోజ్ కుమార్, డీసీపీయూ యూనిట్ ప్రణయ్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థులకు అవగాహన

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు జనగామ జిల్లా కేంద్రంలోని వెనుకబడిన తరగతుల బాలురు బాలికల వసతి గృహాలు, కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ అధికారి జి. శ్రీనివాస్ గౌడ్, డీటీవో వెంకటేశ్ పాల్గొని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాధిక, సృజన, యాకయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలను మభ్యపెట్టడానికే దీక్ష

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల ప్రజలను మభ్యపెట్టేందుకే జేఏసీ పేరుతో కొందరు దీక్షలకు తెరలేపుతున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొంగరి వెంకట్ మావో అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శితో అత్తిని శారద అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకట్ మావో మాట్లాడారు. చేర్యాలను రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేస్తూ ప్రకటించాలని చేర్యాల ప్రాంత ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు గత కొన్ని సంవత్సరంల నుంచి పోరాటాలు చేస్తున్నప్పటికీ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకుండా కాలయాపన చేస్తుందన్నారు. ప్రతిపక్ష పార్టీలతో ఏర్పడాల్సిన జేఏసీని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఏర్పాటు చేసుకున్నారన్నారు. జేఏసీ 30న సంకల్ప దీక్షకు పిలుపునివ్వడం సరికాదని, ఈ దీక్ష చేర్యాల ప్రజలు మభ్యపెట్టడానికే కాంగ్రెస్ జేఏసీ సంకల్ప దీక్ష చేపట్టుతుందని, వీరికి చిత్తశుద్ధి ఉంటే ఈ దీక్షను గాంధీభవన్లోనూ, సచివాలయంలోనూ నిర్వహిస్తే ఫలితం ఉంటుందన్నారు. గత ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి జనగామ సభలో తాము అధికారంలోకి వస్తే రెవిన్యూ డివిజన్ ఇస్తామని హామీ ఇచ్చారని, గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేర్యాల రెవిన్యూ డివిజన్ ఉద్యమం జరుగుతున్నప్పుడు ఈ ఉద్యమానికి చేర్యాలకు వచ్చి సంఘీభావం తెలిపారని గుర్తుచేశారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఎవరు పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ తో కూడుకున్న జేఏసీని ఈ ప్రాంత ప్రజలు, మేధావులు, ప్రతిపక్ష పార్టీలు, కుల సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు దీనిని ముక్తకంఠంతో వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాటి జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, దాసరి ప్రశాంత్, నాలుగు మండలాల పార్టీ కార్యదర్శులు, బండ కింది అరుణ్ కుమార్, తాడూరి రవీందర్, ఎండి షఫీ, పోతిరెడ్డి రాజు, టౌన్ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

Local News



# రైతులతో ఎమ్మెల్సీ మల్లన్న ముచ్చట

**పాలకుర్తి, మన చౌరాస్తా :** పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో రాష్ట్ర ప్రొహిబిషన్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రాక సందర్భంగా పోతన నివాసం ఉన్న ప్రాంతాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న రైతులతో ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. ధాన్యం కొనుగోళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు సుడిగల కొమరయ్య మాట్లాడుతూ ధాన్యం క్వింటా రూ.2300లకు విక్రయించానని, క్వింటాకు 500 చొప్పున బోనస్ కూడా వచ్చిందని వివరించగా, రైతును రుణమాఫీ వర్తిచ్చిందా అని ఎమ్మెల్సీ ప్రశ్నించారు. అందుకు రైతు స్పందిస్తూ రూ.1,30,000 రుణమాఫీ పొందానని తెలిపాడు. ఈ సందర్భంగా రాష్ట్రంలోనే 18 వేల కోట్లు రుణమాఫీ జరిగిందని ఎమ్మెల్సీ అక్కడ ఉన్న రైతులకు తెలియజేశారు. మరో రైతు కోట శోభతో మాట్లాడగా.. మహిళా రైతు స్పందిస్తూ ప్రభుత్వ పనితీరు బాగుందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులకు అండగా నిలిచారన్నారు.

## కేజీబీవీ, యూఆర్ఎస్ ఉద్యోగులకు టైం స్కేల్ ఇవ్వాలి

**టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు**

**జనగామ, మన చౌరాస్తా :** సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్ట్ చెప్పినప్పటికీ పాలకులు చాలీ చాలని వేతనాలతో కేజీబీవీ, యూఆర్ఎస్‌తో శ్రమ దోపిడీ చేయిస్తున్నారని, వారికి మినిమం టైం స్కేల్ మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు డిమాండ్ చేశారు. కేజీబీవీ, యూఆర్ఎస్‌లలో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలు, కార్యాచరణ కొరకు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర శాఖ హైదరాబాద్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సుకు జిల్లా నుంచి వెళుతున్న ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతూ ఏదో ఒక రోజు తమకు మంచిరోజులు రాకపోతాయా, వేతనాలు పెరగకపోతాయా అని దశాబ్దానికి పైగా పనిచేస్తున్న వారు అనేక మంది ఉన్నారన్నారు. ఒక వైపు విద్యాబోధన చేస్తూ ,విద్యార్థుల బాగోగులు చూసుకుంటూ వార్డెన్ లేకున్నా ఆ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నా గొర్రె తోక బెత్తెడు చందాన వేతనాలు అరకొర పెంచుతూ, రోజురోజుకు భాధ్యతలు ఇస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రజాపాలన గా చెప్పుకునే ఈ ప్రభుత్వం అయినా కేజీబీవీ, యూఆర్ఎస్‌లలో పనిచేస్తున్న ఉద్యోగుల పట్ల సానుకూలంగా స్పందించి వేతనాలు అందించాలని ,వార్డెన్ పోస్ట్ లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తదుపరి టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు జెండా ఊపి వాహనాల లో సదస్సుకు పంపించారు. కార్యక్రమంలో కేజీబీవీ, యూఆర్ఎస్ బాధ్యులు చైతన్య, రజని, శ్రీనివాస్ నేతృత్వంలో 20 ఉద్యోగులు తరలివెళ్లారు.





## మౌలిక అవసరాలను కల్పించాలి

**బోథ్, మన చౌరాస్తా :** ధర్మసమాజ్ పార్టీ బోథ్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బోథ్ మండల డీఎస్పీ అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం పైన పేద, మధ్య తరగతి వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ ప్రజలు ఉన్నారని, అంటే దాదాపు ఒక కోటి కుటుంబాలు ఉన్నాయని, వీరు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రధానంగా విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు సమస్యలను పరిష్కరించడం ద్వారా తెలంగాణ ప్రజలంతా సుఖసంతోషాలతో శాంతి, సామరస్యాలతో జీవిస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు ప్రధానంగా ఐదు డిమాండ్లను ఉంచుతున్నామనీ అన్నారు. ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యని అందించాలన్నారు. ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించి, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ,ప్రాణాలను కాపాడాలన్నారు. ప్రతీ గ్రామంలో 'ఆధునిక హాస్పిటల్' నిర్మించాలని అన్నారు. కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ బోథ్ మండల డీఎస్పీ ఉపాధ్యక్షుడు కుందూరు సుధాకర్, పెందూర్ జల్దేవ్, కలిగేటీ ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి బిక్క రమేష్, కార్యదర్శి రాథోడ్ నరేందర్, సభ్యులు కొత్తూరు రాజేశ్వర్, స్వామి, చౌహాన్ సాయి పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి హెల్పింగ్ హాండ్స్ చేయూత

- **దహనసంస్కారాల ఖర్చులకు రూ.62 వేలు సాయం**

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** మండలంలోని వడ్డిచెర్ల గ్రామానికి చెందిన లింగాల కృష్ణమూర్తి అనే నిరుపేద కుటుంబానికి చెందిన నాయీబ్రహ్మణుడు మృతి చెందగా వడ్డిచెర్ల హెల్పింగ్ హాండ్స్ పేరిట ఏర్పాటు చేసిన సోషల్ ప్లాట్ ఫామ్ సభ్యులు రూ.62,600 ఆర్థిక సాయం అందజేశారు. బుధవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి హెల్పింగ్ హాండ్స్ సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. కనీసం ఉండేందుకు ఇల్లు కూడా సరిగ్గా లేకుండా కదు పేదరికాన్ని అనుభవిస్తున్న కృష్ణమూర్తి వారం రోజుల క్రితమే అప్పు చేసి తన కూతురు పెళ్లి చేశాడు. సరిగ్గా వారం తిరగక ముందే కృష్ణమూర్తి ఆస్తమా సమస్యతో అకాల మరణం చెందగా కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. దీంతో బీద కుటుంబానికి అండగా నిలిచేందుకు హెల్పింగ్ హాండ్స్ సభ్యులు ముందుకు వచ్చి చేయూతనిచ్చారు. అంతిమ సంస్కారాల నిమిత్తం రూ.62,600 మృతుడి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



### ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

జనగామ, మన చౌరాస్తా : జనగామ జిల్లా కేంద్ర గ్రంథాలయం లో 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనగామ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన వారికి పల్లా బహుమతులు ప్రదానం చేశారు. మునిసిపల్ చైర్మన్ పోకల జమున , కౌన్సిలర్ భూ లక్ష్మీ నాగరాజు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏడవెల్లి క్రిష్ణా రెడ్డి, కార్యదర్శి సుధీర్, కౌన్సిలర్లు స్వరూప, అనిత, కమలమ్మ పాల్గొన్నారు.



### అబ్బారెడ్డి ఘన నివాళి

జనగామ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గడిపెల్లి ప్రేమలతా రెడ్డి భర్త కీ.శే గడిపెల్లి అబ్బారెడ్డి ప్రథమ వర్ధంతి బువారం నిర్వహించారు. జనగామ మండలం చీటకొడూరులో జరిగిన ఈ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని అబ్బారెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.